NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 9-6-2025



## సమస్యలను ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా నమోదు చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక సంబంధించి ఫిర్యాదులను నేరుగా గానీ, టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి ఫిర్యాదుల నమోదు చేయించుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్చిన ఫిర్యా దులకు సంబంధించిన స్థితిని తెలుసుకునేందుకు, సమాచారం తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయాలలో, అన్ని మం డలాల్లోను ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమ వారం యధావిధిగా కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



విశాఖ పట్నం, నీలగిరి వార్త ప్రతినిధి

మహిళలను దేవతలుగా భావించి ఆరాదించే ఈ రాష్ట్రంలో వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపీ బ్యాడ్ బ్యాచ్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ముసుగులో నడుస్తున్న సాక్షి మీడియా నిర్వహించిన డిబేట్ లో జర్నలిస్ట్ కృష్ణంరాజు అమరావతి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గంటా నూకరాజు స్పందించారు. దేవతలుగా పూజించే మహిళలు ఉన్న ప్రాంతంలో ఇలాంటి పదజాలం వాడాలని ఎందుకు అనిపించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రస్తుత కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి దేవతల రాజదాని అని వర్ణిస్తే జర్నలిస్ట్ ముసుగులో ఉన్న వైసిపీ బ్యాడ్ బ్యాచ్ వేశ్యల రాజదాని అని హేళన చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కనీసం డిబేట్ నిర్వహించిన కొమ్మినేని శ్రీనివాసరావు కూడా ఖండించకపోవడం మరీ దారుణమని అన్నారు. మహిళలను హేళన చేసేవిధంగా సాక్షి మీడియాలో మాట్లాడితే మీడియాను నడుపుతున్న వ్యక్తి మహిళ అయి ఉండి కూడా భారతీ రెడ్డి స్పందించకపోవడం వింతగా ఉందని అన్నారు. సాక్ష్యాత్ మహిళా లోకం సిగ్గుపడేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, డిబేట్ నిర్వహించిన కొమ్మినేని శ్రీనివాసరావుపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేసారు. దీనిపై రాష్ట్ర మహిళా కమీషన్ స్పందించి వెంటనే వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. మహిళల జోలికొస్తే రాష్ట్రంలో ఏమి జరుగుతుందో అర్ధమయ్యేలా వీరిపై కఠినమైన చర్యలు ఉండాలని అన్నారు. గతంలో జగన్ రెడ్డి సతీమని భారతీ రెడ్డిపై టిడిపి నాయకుడు చేసిన వ్యాఖ్యలు ఆదారంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేశారని అన్నారు. అదీ మహిళలకు కూటమి సర్కార్ ఇచ్చే గౌరవమని అన్నారు. కానీ నేడు అమరావతి మహిళలపై ఇంత నీచాతినీచంగా మాట్లాడినా మీడియా ప్రతినిధులు స్పందించకపోవడం వారికి మహిళలపట్ల ఎంత గౌరవం ఉందో అర్ధమవుతుందని అన్నారు.న్యాయ వ్యవస్థ స్పందించి వీరిపై సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేయాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

## ప్రాణం తీసిన ఈత సరదా, అల్లూరి జిల్లాలో విషాదం





దంబ్రిగూడ నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి జిల్లా దుంబ్రిగూడ మండలం గుంటసీమ పంచాయితీ గంగావలస గ్రామంలో సమీపంలో ఉపాధి హామీ చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారుల మృతి చెందారు.గుంట భాను తేజ, గుంట సాయికిరణ్, కొర్ర సుశాంత్ లుఈత సరదా తో ఉదయాన్నే సమీపంలోని చెరువులోని స్నానికి వెళ్లారు.కొద్ది సేపటికే నీటిలో మునిగి గల్లంతయ్యారు.ఇది గమనించిన స్థానిక గిరిజనులు చెరువులోకి దూకి వెతకగా ప్రాణాలు దక్కలేదు. మృతదేహాలను బయటకు తీయగా కుటుంబ సభ్యుల రోదన వర్ణాన తీతం, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యా హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలి




విశాఖపట్నం నీలగిరి వార్త ప్రతినిధి

ఆదివారం ఉదయం డాక్టర్ ఎల్ బి కాలేజీ ప్రాంగణం లో గల గాంధీ సెంటర్ సెమినార్ హాల్ లో రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరమ్ మరియు బాల వికాస ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యా హక్కు చట్టం అమలు తీరు అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం సంస్థ కన్వీనర్ నరవ ప్రకాశ రావు అధ్యక్ష త న జరిగింది.తొలుత గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.పాల్గొన్న వక్తలు మాటలాడుతూ ప్రస్తుత ప్రభుత్వం విద్యా విధానాన్ని ప్రకటించాలని కోరారు.మీడియం పిల్లల ఐ.చ్ఛికంగా ఉండాలని విద్యాహక్కు చట్టం 2009 పటిష్టంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్.పాఠశాలల్లో అమలు చేయాలని కోరారు.ఫీజుల నియత్రన చట్టం కఠినంగా అమలు చేయాలని కోరారు.విద్యావ్యవస్థను కాపాడుకొనేందుకు తల్లి దండ్రులు సమఖ్యంగా పని చేయాలని, కేద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం పై రాష్ట్ర ప్రభుత్వం విధాన ప్రకటన చేయాలి.ప్రైవేట్ పాఠశాలలో కలాశాల లో ఫీజుల వివరాలు నోటీసు బోర్డ్ లలో ఉండేలా.ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి. డ్రాప్ ఔట్స్ ను తగ్గించే లా మరియు ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు సమావేశ ము లో సంస్థలనాయకులు,సామాజిక ప్రస్తినిధుల తో పాటు కరుణ.విశ్వనాధం,హుస్సన్.పి.సి.రావు. సత్యవతి . నరసింహారావు.చాట్ల బాబురావు రెడ్డి పాల్గొన్నారు.

## శ్వేతార్కలో స్వాతి నక్షత్ర పూజలు

కాజీపేట నీలగిరి వార్త.




కాజీపేట స్వయంభు శ్వేతార్క మూల గణపతి దేవాలయా దివ్యక్షేత్రంలో నేడు స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ ప్రహ్లాద నరసింహస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు దేవాలయఇంచార్జ్ దేవులపల్లి సదానందం ఆధ్వర్యంలో అర్చకులు రోహిత్ ఉపాధ్యాయ హరి కృష్ణ స్వామి అభిషేక పూజ క్రతువుని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సీనమ్మ అరుణాదేవి సుప్రజ వెంకట సాయి తేజ మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవాలయం చార్జి మాట్లాడుతూ ప్రతిస్వాతి నక్షత్రం రోజున దేవాలయంలో విశేష పూజలు అభిషేకాలు అన్నదానాలు ఉంటాయని ఆయన తెలిపారు పూజ అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నదానం నిర్వహించారు.

## పద్ధతి మార్చుకోకపోతే వన్ టైం ఎమ్మెల్యేగా ఉండక తప్పదు

### ఎమ్మెల్యేలకు చంద్రబాబు హెచ్చరికలు


అమరావతి నీలగిరి వార్త ప్రతినిధి

సరైన ప్రతిపక్షం లేకపోవడం, ఉన్న ప్రతిపక్షం ఉలిపికట్టె లాంటిది కావడం, అసాధారణ ఎమ్మెల్యేల బలం ఉండటం అధికార పార్టీకి చాలా సమస్యలు తెచ్చి పెడుతుంది. ఇప్పుడు ఏపీలో టీడీపీకి అదే పరిస్థితి కనిపిస్తోంది. ఎమ్మెల్యేలను దారిలో పెట్టడానికి, వారు దారి తప్పకుండా చూడటానికి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు చాలా ప్రయత్నాలు చేయాల్సి వస్తోంది. పార్టీ నేతలందరితో టెలీ కాన్ఫరెన్స్ పెట్టిన టీడీపీ అధినేత.. పద్దతిగానే చెప్పాల్సింది చెప్పారు. ప్రతి ఒక్క ఎమ్మెల్యే వ్యవహారాలపై తన వద్ద నివేదికలు ఉన్నాయని.. పద్ధతి మార్చుకోకపోతే వన్ టైం ఎమ్మెల్యేగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు చాలా విషయాల్లో జోక్యం చేసుకుంటున్నారు. సంపాదనకు అలవాటు పడుతున్నారు. చాలా కొద్ది మంది ఇంకా ఎక్కువ అడ్వాంటేజ్ తీసుకుంటున్నారు. ఇలాంటి వారి విషయంలో చంద్రబాబు చాలా పర్టిక్యులర్‌గా ఉండాలని నిర్ణయించుకున్నారు.ఏడాది పాలన తర్వాత చంద్రబాబు .. ఎక్కువగా ఎమ్మెల్యేల ప్రవర్తన మీదనే అసంతృప్తిగా ఉన్నారు. చాలా మంది కొత్త ఎమ్మెల్యేలు, వైసీపీపై పోరాడాలు అని అవకాశం ఇచ్చారు. వారిలో చాలా మంది ఇప్పుడు తమ ప్రవర్తనను మార్చుసుకున్నారు. ఫలితంగా ప్రజల్లో వ్యతిరేకత మూట గట్టుకుంటున్నారు. ప్రభుత్వ పని తీరుకు తగ్గట్లుగా ఎమ్మెల్యేలు ఉంటే.. సాఫీగా నడిచిపోతుంది. కానీ ఎక్కువగా ఉన్న ఎమ్మెల్యేలు.. ఉనికి లేని ప్రతిపక్షం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి.రాజకీయాలు చేయాలంటే దందాలు చేయాలని కొంత మంది ఎమ్మెల్యేలు అనుకుంటూ ఉంటారు. కానీ ఆ దందాలు ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు. ప్రజలకు సేవ చేస్తే డబ్బు అవసరం రాదు.దానికి నిమ్మల రామానాయుడు లాంటి వాళ్లే ఉదాహరణ. మరి ఇతర టీడీపీ ఎమ్మెల్యేలు ఎప్పుడు నేర్చుకుంటారో మరి !



## కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం !

అమరావతి నీలగిరి వార్త ప్రతినిధి



అమరావతి మహిళల్ని వేశ్యలుగా కించపరిచినా సాక్షి టీవీ, కొమ్మినేని, కృష్ణంరాజు అనే జర్నలిస్టుల వ్యవహారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లింది. ఈ అంశంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సోషల్ మీడియాలో ప్రకటించారు. రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని చంద్రబాబు స్పష్టం చేశారు.రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరమ హిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అంతకు ముందే చంద్రబాబు ఈ అంశంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లుగా తెలుస్తోంది. సాక్షి టీవీపైనా ఈ అంశంలో చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇవి ఉద్దేశపూర్వకంగా చేస్తున్న వ్యాఖ్యలేనని.. అసలు ఏ మాత్రం అధికారిత లేని ఓ రిపోర్టును అడ్డం పెట్టుకుని ఏపీపై, ఏపీ మహిళలపై నిందలు వేయడాన్ని పోలీసులు కూడా సీరియస్ గా తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

## స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన లక్ష్యం



### జనసేన పార్టీ మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

జనసేన పార్టీ కి స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన లక్ష్యమని జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు పాడేరు మండల అధ్యక్షులు నందోలి. మురళీకృష్ణ ఆధ్వర్యంలో మినుములూరు లో కోర్ కమిటీలు నియమించారు. ఈ సందర్భంగా నందోలి.మురళీకృష్ణ మాట్లాడుతూ పంచాయతీలో గ్రామాలు అభివృద్ధి జరగాలంటే జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే సాధ్యమన్నారు. 2024 లో దేశంలోనే తొలి సారి 100%స్ట్రైక్ రేట్ వచ్చినా పార్టీ జనసేన పార్టీ అని అలాగే పంచాయతీలో కూడా నూటికి నూరు శాతం విజయం సాధించేలా జనసేన శ్రేణులు బాధ్యతగా కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు ప్రజలకు తెలియజేయాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చెయ్యాలని వివరించారు గ్రామ అధ్యక్షులు గా బాకూరు రాజు, ఉపాధ్యక్షులు మాసాడ సింహాచలం, పంచాయితీ కార్యదర్శి గెమ్మెలి అప్పలకొండ, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ చింతాడ సతీష్, పంచాయతీ వీరమహిళ విభాగం అధ్యక్షురాలు కుంచె సుజాత, రైతు శ్రామిక విభాగం అధ్యక్షులు కూడ అర్జున్ సామాజిక కార్యకర్త సలుగు దేవేంద్ర నాయుడు, నియమితులయ్యారు.అనంతరం గ్రామ కమిటీలో నియమితులైన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ సభ్యులు వంపూరు సురేష్, పాడేరు మండల నాయకులు మదాల.నాగేశ్వర రావు, కుంచె. దేవేంద్ర ప్రసాద్, లంకెల. పవన్, జనసేన శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా యోగాలో పాల్గొన్న వయోవృద్ధులు

### ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి

### జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య

అనకాపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి



ఉత్సాహంగా యోగ ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులు, ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలని జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక యోగా ప్రదర్శన కార్యక్రమం అనకాపల్లి పట్టణం జార్జ్ క్లబ్ లో నిర్వహించారు. ఈ యోగా ప్రదర్శన లో యోగ గురువులు మంగియ్య, దొరమ్మ నాయుడు, బి అప్పారావులు ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి అందరితో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించ వచ్చన్నారు. వయోవృద్దులు యోగాసానాలు వేయడం వలన వారి ఆరోగ్య వంతగా ఉంటారన్నారు.ఈ యోగా ప్రదర్శన లో వయోవృద్దులు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గౌరీపతి, పెద్దఎత్తున వయోవృద్దులు పాల్గొన్నారు.

## 27 నుంచి స్పెషల్ టూర్ ప్యాకేజీ బస్సులు

### కామారెడ్డి డిపో మేనేజర్ కరుణశ్రీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



ఈ నెల 27 నుంచి స్పెషల్ టూర్ ప్యాకేజీ బస్సులు ప్రారంభిస్తామని కామారెడ్డి డిపో మేనేజర్ కరుణశ్రీ తెలిపారు.
కామారెడ్డి జిల్లా బస్సులు ప్రారంభిస్తున్నామని కామారెడ్డి డిపో మేనేజర్ కరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి నుంచి వరంగల్ వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయం, రామప్ప దేవాలయం, లక్కవరం చెరువు వరకు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు దర్శించుకుని వచ్చే పెద్దలకు ఒక్కరికి రూ.850,పిల్లలకు 500 చొప్పున స్పెషల్ ప్యాకేజీ ప్రాతి పదికన డీలక్స్ బస్సులు ఇవ్వబడతాయన్నారు.అలాగే కామారెడ్డి నుంచి హైదరాబాద్ బిర్లా మందిర్, సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్,జూపార్క్ వరకు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు దర్శించుకుని తిరిగి కామారెడ్డి రావడానికి పెద్దలకు ఒక్కొ క్కరికి రూ.500,పిల్లలకు 300 చొప్పున ప్యాకేజీ కింద డీలక్స్ బస్సులు ఇవ్వబడుతాయని తెలిపారు.ఆదివారం,సెలవు రోజులతో పాటు గ్రూపులుగా ఎవరు వచ్చినా బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు.కామారెడ్డి పట్టణ, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. బస్సులు కావలసిన వారు 7382851280, 8382843783,7382843747 08468220281 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఓపెన్ స్కూల్ ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ స్కూల్ అభ్యాసకుల ఉత్తమ ప్రతిభ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ తాజా పరీక్షా ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ స్టడీ సెంటర్ తన శిక్షణా నాణ్యత ను మరోసారి నిరూపించుకుంది. పరీక్షకు హాజరైన విద్యార్థులలో ఎక్కువమంది అత్యుత్తమ మార్కులు సాధించినట్లు ఏ ఐ కో ఆర్డినేటర్ జి.భాస్కర్ రావు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు. చదువుకు వయసుకు సంబంధం లేదని, చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్యా విధానం అత్యుత్తమ వేదిక అని పేర్కొన్నారు. తమ సెంటర్ నుండి పరీక్ష వ్రాసి సబ్జెక్టుల వారిగా అత్యుత్తమ మార్కులు సాధించిన వారి వివరాలను తెలియజేస్తూ ఇంటర్ ఇంగ్లీష్ లో ఎర్రబోయిన నేహా శ్రీ 87, తెలుగులో కొమరం నాగమణి 88, పొలిటికల్ సైన్స్ లో కొర్ర హరిబాబు, కాల్వ అక్షయ్ 94 , అర్థశాస్త్రంలో పెర్నాని సాయి హర్షిణి, ఊడుగుల మహేంద్ర 85, కామర్స్ లో షేక్ హైమత్ 83, హిస్టరీ లో చల్లగొండ్ల నాగమణి 71 మార్కులు సాధించినట్లు, పదవ తరగతి ఇంగ్లీషులో షేక్ అమ్రిన్ నేహ 72, తెలుగులో పంపన కళ్యాణి 72, గృహ విజ్ఞాన శాస్త్రం లో బానోతు రమాదేవి 83, ఇండియన్ కల్చర్ అండ్ హెరిటేజ్ లో పల్లపు అశోక్ 80, సాంఘిక శాస్త్రంలో భానోత్ రమాదేవి 71 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన అభ్యాసకులను, అధ్యాపకులను అభినందించారు.

## ఐఐఐటి విద్యా సంస్థ ఎల్కతుర్తి మండలానికి అందని ద్రాక్షేనా

### ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు




ఎల్కతుర్తి జూన్08 నీలగిరి వార్త ప్రతినిధి

ఐఐఐటి విద్యాసంస్థ ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వం నెలకొల్పే ప్రక్రియలో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్స్ ప్రారంభించాల్సి ఉండగా ప్రభుత్వం నుండి ఎలాంటి నోటిఫికేషన్ రాకపోవడం పలు అనుమానాలు కలుగుతున్నాయని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొంకూరి రాజు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఐఐఐటి బాసరకు అనుబంధంగా రెండు నూతన విద్యాసంస్థల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది అందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఒకటి హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో మరొకటి ఏర్పాటు చేయడం కోసం ముమ్మర ప్రయత్నాలు జరిగాయి ఎల్కతుర్తిలో భూ సేకరణ కోసం రైతులతో పలుమార్లు చర్చలు జరిపి రైతుల సమ్మతమైన డిమాండ్లను నెరవేర్చడానికి ప్రభుత్వం కూడా అనుకూలంగా ఉంది విద్యా సంస్థ ఏర్పాటుకు కావలసిన భూమి లభ్యత ఇక్కడ ఉందన్నారు అయినప్పటికీ ఈ విద్యా సంవత్సరం మహబూబ్ నగర్ జిల్లాలో అడ్మిషన్స్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది కానీ ఎల్కతుర్తి విద్యాసంస్థకు ఎలాంటి ఐఐఐటీఅడ్మిషన్స్ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది అన్నారు ఈ విద్యా సంస్థ ఇక్కడ ఏర్పాటు చేస్తారా లేదా అని స్థానిక ప్రజలలో అయోమయ పరిస్థితి నెలకొంది ఇన్ని రోజులుగా మా ప్రాంతం ఒక ఎడ్యుకేషన్ హబ్ గా మారి మా ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని ప్రజలందరూ ఆశించారన్నారు ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి స్పష్టత ఇవ్వాలి ఇదే విద్యా సంవత్సరంలో అడ్మిషన్స్ నోటిఫికేషన్ జారీ చేసేలా స్థానిక ఎమ్మెల్యే మంత్రి ప్రత్యేకమైన దృష్టి సారించాలని ధర్మ సమాజ్ పార్టీ నుండి విజ్ఞప్తి చేస్తున్నామని బొంకూరి రాజు అన్నారు.

## మానవత్వం చాటుకున్న మఠంపల్లి ఆటో యూనియన్ సభ్యులు

### 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఆటో యూనియన్



నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ,వార్డు తిలక్ నగర్ కు చెందిన గొర్రె వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.మఠంపల్లి ఆటో యూనియన్ అనారోగ్యంతో మృతి చెందిన గొర్రె వీరబాబు చిత్రపటానికి పూలమాల లేసి కుటుంబానికి భార్య వీర కుమారికి తమ వంతు సహాయంగా 5,000 రూపాయలు రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షుడు హుస్సేన్ అధ్యక్షతన మఠంపల్లి ఆటో యూనియన్ వారు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా హుజూర్ నగర్ రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్,మఠంపల్లి ఆటో యూనియన్ టి.జోష్ మాట్లాడుతూ గొర్రె వీరబాబు అనారోగ్యం కారణంగా ప్రైవేట్ హాస్పటల్ చేర్పించి సమయంలో 5 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసినా ఫలితం లేకుండా పోయిందని,ప్రభుత్వం కూడా స్పందించి ఆటో యూనియన్ కార్మికులకు హెల్త్ కార్డు లాంటివి ఇస్తే కొంతవరకు కార్మికులకు మేలు చేసినట్లు అవుతుందని అన్నారు.మఠంపల్లి ఆటో యూనియన్ వారు 5,000 రూపాయలు మొత్తాన్ని ఆటో కార్మికుల సమక్షంలో వారి కుటుంబానికి అందించడం జరిగింది.

ఈ కార్యక్రమాల్లో డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు,గొర్రె నరసింహారావు,గొర్రె నాగరాజ్,మఠంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు టి.జోష్, ప్రధాన కార్యదర్శి బాలస్వామి,సహాయ కార్యదర్శి,షేక్.హుస్సేన్,పాలెం కోశాధికారి హుస్సేన్,పాలెం గౌరవ అధ్యక్షుడు రామయ్య,గుండ్లపల్లి గోపి,సలహాదారుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోహేన్స్ కంపెనీ ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణంలోని కోహేన్స్ పక్కన ఉన్న భరోసా సెంటర్లో ఆదివారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పూర్తిగా ఉచిత వైద్య పరీక్షలు చేసి నెలవారి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అడ్మిన్ సీనియర్ మేనేజర్ బి వెంకటరమణ మాట్లాడుతూ కోహేన్స్ లైఫ్ సైన్సెస్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతినెల ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు అందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సూర్యాపేట పరిసర ప్రాంత ప్రజలు ఎక్కువగా డయాబెటిస్, బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచి అన్ని రకాల ఉచితవైద్య పరీక్షలు జరిపి ఉచితంగా నెలకు సరిపడా మందులు ఇస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకొని వ్యాధులు తగ్గించుకోవాలని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అడ్మిన్ మేనేజర్ సైదులు, క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్ మేనేజర్ రాంబాబు, కోహేన్స్ లైఫ్ సైన్సెస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు. ఉచిత క్యాంపు నిర్వహించినందుకు వస్త్రం తండా దాసాయిగూడెం, (శాంతినగరు), దాసాయిగూడెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు బుక్స్ బ్యాగుల పంపిణీ



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

నిజాంబాద్ పట్టణంలో ఉమామహేశ్వరి ఆలయంలో వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 మంది పేద విద్యార్థులకు ఉచిత బుక్కులు బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజవాడ హనుమంతరావు, మోటూరి మురళి, బచ్చు పురుషోత్తం, గూడెపు రఘు, మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్ కొవ్వూరు జగన్ గుప్తా, జాలిగామ శ్రీనివాస్, నంగనూరి శ్రీనివాస్, ఉప్పలంచ భూమా లింగం, మహంకాళి విజయ్, కాలభైరవ శ్రీనివాస్, శ్రీధర్ మదాని, మా శెట్టి వెంకటేశం, మురికి రమణ ఫౌండేషన్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

## మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి

### ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి - ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్.

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మహిళా సమైక్య క్యాంటిన్‌ను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహ్మద్అలీ షబ్బీర్ క్యాంటీన్ నడుపుతున్న మహిళా సంఘ సభ్యులు క్యాంటీన్ సముదాయం కిరాయి ఎక్కువ ఉందని షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువస్తే వెంటనే కలెక్టర్ తో మాట్లాడి కిరాయి తగ్గించి 500 మాత్రమే చెల్లించే విధంగా చూడమన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణకు మహిళలే పునాది.అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం.మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం.పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ,యూనిఫాంకుట్టుప నితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం.తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం.మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం.ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం.మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం.భవిష్యత్తు కూడా కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజల పార్టీ మాట ఇస్తే తప్పని పార్టీ అన్నారు.

## స్థానిక ఎన్నికలను చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లతో నిర్వహించాలి

### భవిష్యత్ లో మరో మూడు మంత్రి పదవుల్లో నామినేటెడ్ పోస్టుల్లో ఇదే విధంగా సామాజిక సమీకరణలతో విస్తరణ జరుపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు ఈ రోజు రాజ్ భవన్లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మధ్యాహ్నం ముగ్గురు ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారని సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి బీసీ ముదిరాజ్, ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వివేక్, ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెర్లను ఖరారు చేసిన అధిష్టానం కు బీసీ సాధికారిత సంఘం పక్షాన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్య క్షులు పొలాస నరేందర్ ధన్యవాదాలు తెలి పారు త్వరలో మరో ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టాల్సి ఉన్నందున ఆ మంత్రి పదవులను కూడా సామాజిక వర్గానికే కేటాయించాలని, అంతే కాకుండా బీసీ జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల భర్తీలో కూడా బీసీ జనాభా ప్రాతి పదికన అవకా శాలు కల్పించాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధంగా శాస్త్రీయంగా పారదర్శ కంగా పటిష్టవంతంగా సంపూర్ణంగా ఎన్నికలు నిర్వహిం చాలని పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు నేడు జరిగిన మంత్రి వర్గ విస్తరణలో సామాజిక సమీకరణలకు ప్రాధాన్యం దక్కిందంటే అది నిజంగా అట్ట డుగు బడుగు బలహీన వర్గాల దళిత వర్గాల విజయమేనని నరేందర్ అన్నారు.

## కోడెల మరణానికి ప్రధాన కారణం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనే...

### బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న గోశాలలో కోడేలు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో పరిశీలించి మీడియాతో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు కోడెల మరణానికి ప్రధాన కారణం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖనే....లి

మేము అధికారంలో ఉన్నప్పుడు గోశాలను ఎన్నడూ రాజకీయం చేయలేదు.చేసే తప్పంతా చేసి ఎదుటి వారిపై బురదజల్లేలా మంత్రి పరిస్థితి ఉంది.కలెక్టర్ కన్వీనర్ గా ఉండి ఒక్కో రైతుకు రెండు కోడెలు ఇవ్వాల్సిన నిబంధనలను తుంగలో తొక్కింది మంత్రి సురేఖ తన సిఫారసు లెటర్ మీద గీసుకొండ రాంబాబుకు 60 కోడెలను ఇచ్చింది నిజం కాదా.60 కోడెల్లోని 49 కోడెలు మాయమైంది నిజం కాదా, అన్ని పత్రికల్లో చానెళ్లలో వచ్చింది నిజం కాదా. దీనికంతటికి కారణం, అసలైన ముద్దాయి మంత్రి సురేఖనే. మంత్రి చేసిన నిర్వాకం వల్ల డిసెంబర్ 1నుండి కోడెల పంపిణీ ఆపితే 500 ఉండాల్సిన స్థానంలో 1300కు చేరిన మాట వాస్తవం కదా ఇక్కడ అసలైన రాజకీయం ఎవరు చేస్తున్నారో ఆలోచన చేయలే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అవగాహన లేకుండా కోడేలన్నీ లంపి స్కిన్ వచ్చి చనిపోతున్నాయని అంటున్నారు కానీ వెటర్నరీ డాక్టర్లు మాత్రం సరైన పోషక ఆహారం అందక చనిపోతున్నాయని అన్నారు..ఇలా సరైన పోషణ లేక కోడెలు చనిపోవడం చాలా బాధాకరం.రోజుకు 10 టన్నుల పశుగ్రాసం వస్తుందని అంటున్నారు కానీ రెండు టన్నులు కూడా గోశాలకు రావడం లేదు.మరి మిగిలిన గడ్డి ఎవరు మేస్తున్నారు నెలకు 5లక్షల రూపా యలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి.బీహార్ లో గడ్డి స్కాం లో మంత్రి ఇరుక్కునట్లే ఇక్కడ కూడా ఎవరో ఒకరు ఇరుక్కుంటారు కోడె మొక్కులతో ఏటా 22కోట్లు వస్తున్న అందులో కేవలం 18లక్షలు ఖర్చు పెడితే కోడెలు బాగుంటాయి జూన్15 నుండి ఆలయాన్ని మూసి వేస్తామని ప్రకటించి భక్తులను ఆగం చేశారు రాజన్న సన్నిధికి నిత్యం 20 వేలకు పైగా భక్తులు వస్తుండగా కనీసం వారికి కూడా సరియైన వసతి సౌకర్యాలు కల్పించడం లేదు. గంట తరబడి నిరీక్షించి క్యూ లైన్ లోనే భక్తులు పడిపోతున్న పట్టించుకోవడం లేదు గత ప్రభుత్వం తయారుచేసిన నమూనా చిత్రాలు ప్లాన్ ఇంకా నడుస్తుంది పత్రికలలో ఇవే ప్రచురితమవుతున్నాయి గత ప్రభుత్వం రూపొందించిన ఛాయా చిత్రాలు అభివృద్ధి పేరుతో త్రికల్లో వస్తున్న కథనాలను కాంగ్రెస్ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటుంది ఇవే ఉంటాయా మరి మారుతారు కనీస మీ డిపిఆర్ అయినా ఎవరికైనా వివరించారా అని ప్రశ్నించారు.కోడెల మృతికి కారణం అధికారుల ఈఓ నా మరి ఇంకెవరు దురదృష్టం ఏమిటంటే కోడెల మృతి పట్ల గోశాల నిర్వహణ పట్ల మంత్రికి అవగాహన లేదు ఇలాంటి పరిస్థితులు మళ్ళీ రావద్దు వీరి చేతగాని తనం అసమర్థ పాలన వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి ఇప్పటికైన రాజన్న కోడెల సంరక్షణ సరిగా చేపట్టాలి రద్దీకి తగినట్లు సౌకర్యాలు కల్పించాలి తక్షణమే సంబంధిత వారిపై చర్యలు తీసుకొని గడ్డి స్కామ్‌లో కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

## ప్రతి ఇంటికొక ఛత్రపతి శివాజీ తయారు కావాలి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త సుందర్:

"ప్రతి ఇంటికొక ఛత్రపతి శివాజీ తయారుకావాలని" నిజామాబాద్ జిల్లా లో ప్రతి ఇంటికి కొక చత్రపతి శివాజీ తయారీ కావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ పిలుపు నిచ్చారు. హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలో ఆదివారం శివాజీ మహారాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహెూత్సవానికి ముఖ్యఅతిథులుగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ పట్టాభిషేక్తులైన రోజు, హిందూ సామ్రాజ్య దినోత్సవం రోజున బోర్గంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతు హిందూ ధర్మాన్ని సంరక్షిస్తూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసిన హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ వీరత్వం కలిగిన యువత దేశానికి కావాలన్నారు. హిందూ సమాజం పైన జరుగుతున్నా దాడులకు,హిందూ ఆడబిడ్డలను లవ్ జిహాద్ పేరిట జరుగుతున్నా అన్యాయాలను ప్రతిఘటించడానికి ప్రతి ఇంట్లో ఒకరు ఛత్రపతి శివాజీ తయారు కావాలన్నారు. ఛత్రపతి శివాజీని గొప్ప వీరునిల తీర్చిదిద్దిన తల్లి జిజీయా భాయ్ నేటి మహిళలకు ఆదర్శం అన్నారు. చిన్నప్పటినుండే పిల్లలకు ఉగ్గుపాలతో వీరత్వాన్ని నేర్పించాలని అన్నారు. గోవులను తల్లిగా భావించే హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విదంగా గోవధ జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టనట్టు వ్యవహరించడం పై మండిపడ్డారు.గోవధను హిందువులు అంత ఒక్కటై ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ మందిరాలపై దాడులు రోజురోజుకి పెరుగుతున్నా ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా ఓ వర్గానికి కొమ్ము కాయడం విచారకరమని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపైన, హిందూ ఆడబిడ్డలపైన దాడులు జరిగితే సాహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివాజీ మహారాజ్ సేవా సమితి ఇందూర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ముజే లక్ష్మణరావు, కార్యదర్శి రవి,కోశాధికారి జగన్,ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్,రాజేశ్వర్,కార్యవర్గ సభ్యులు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్ని మహాముని శిలాయంత్ర ప్రాణ ప్రతిష్టాపన



ఎల్కతుర్తి జూన్ 08 నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో ఆదివారం నాడు ఉదయం8.39 గంటలకు జేష్ట శుద్ధ ద్వాదశి స్వాతి నక్షత్ర యుక్త కర్కాటక లగ్న సుమూహూర్త శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్ని మహాముని శిల యంత్ర ప్రాణ ప్రతిష్టపన జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కులస్థులు గుడి దాతలు భక్తులు రేణుక ఎల్లమ్మ దేవి పూజలో పాల్గొన్నారు.అనంతరం గుడిలో భజనలు చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలంలోని దాల్మాల్క పల్లి గ్రామానికి చెందిన బండమీది హేమలత సాయిబాబు కుమార్తె హేమలత వివాహం వారి స్వగ్రామంలో ఘనంగా జరిపారు అక్కడికి ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన అధికారులను ఆశీర్వదించారు. వారితో పాటు మాజీ జడ్పిటిసి సామెల్, మాజీ ఎంపీటీసీ సంతోష్ కుమార్, ఆర్.ఎం.పి డాక్టర్ కిషన్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవానికి 50 కిలోల బియ్యం అందజేసిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం పెద్దూర్ డబుల్ బెడ్రూమ్ వద్ద నూతనంగా పోచమ్మ తల్లి మైసమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన సందర్భంగా 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు ఆదివారం రోజున నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమానికి 50 కిలోల బియ్యం విరాళం అందజేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ అమ్మవార్ల ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, బొల్లి అంబదాస్ తౌటం సాయి, మంత్రి సాయినాథ్ మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి స్కాలర్షిప్‌కి విద్యార్థినీల ఎంపిక




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిపల్లికి చెందిన విద్యార్థినులు

రాజన్న సిరిసిల్ల వేములవాడ మండలం మర్రిపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థినులు టి గంగాజల డి.హంసినిలు జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కి ఎంపిక అయ్యారు. వీరికి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం 12000 ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయబృందం మాజీ సర్పంచ్ మల్లేశం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్యలు గ్రామ ప్రజలు తదితరులు అభినందించారు.

# జర్నలిస్టులు బాధ్యతలు విస్మరిస్తే సమాజాభివృద్ధికి విఘాతం

**బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం**

**తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి.**

**పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు ఉక్కాలకారు రాజేంద్రనాథ్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

జర్నలిస్టులు బాధ్యతలు విస్మరిస్తే సమాజాభివృద్ధికి విఘాతం కల్గుతుందని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపూర్ బ్రహ్మకుమారిస్ "సైలెన్స్ రీట్రీట్ సెంటర్లో" జరిగిన జర్నలిస్టులకు మీడియా రోల్ ఆఫ్ ప్రమోటింగ్ పీస్, యూనిటీ అండ్ ట్రస్ట్ సెమినార్ కు ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రతి జర్నలిస్ట్ బాధ్యతగా పని చేయాలనీ సూచించారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్స్ మీడియాలకు లైసెన్స్ ఉంటుందని, వీటిలో ఏదైనా తప్పుడు వార్తలు వస్తే, చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, కొన్ని సామాజిక మధ్యామాల వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, అలాంటివి రాకుండా ఉండాలంటే సామాజిక మద్యమాలు ఉపయోగించే ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు మంచి, చెడుపై ప్రెస్ అకాడమీ నుండి శిక్షణ తరగతులను నిర్వహించడం ప్రారంభించాం అన్నారు. తద్వారా వారి భాద్యతలు విధులు, రాసే వార్తలపై సమాజానికి ఇబ్బందులు తదితర అంశాలు వుంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఏడాదికి జీడిపి 2.40లక్షల ఆదాయం వున్నా, ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు నెలకు 20వేల రూపాయలు సంపాదించుకోలేక పోతున్నారని అన్నారు. ఉచిత బియ్యం, రేషన్ కార్డులు పరిస్థితి మరి ఘోరం అన్నారు. రాష్ట్ర జనాభా 3కోట్లు ఉంటే కోటీ 20లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని. ఈ కార్డులు అన్ని అర్హులకు దక్కితే ఉపయోగం, కానీ అనర్హుల వద్ద కొన్ని ఉన్నాయని, ప్రతి వ్యక్తి బాధ్యతతో ప్రభుత్వం నుండి అందె ప్రతీ సహాయం నిజమైన లబ్దిదారులకు అందేలా చేస్తే, అది ప్రభుత్వానికి ప్రజలకు ఎంతో మేలన్నారు. ఈ విషయంలో ఆర్థిక వేత్తలు, రాజకీయ వేత్తలు, సామాజిక బాధ్యత గల ప్రతి ఒక్కరు ఈ విషయమైన ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. బ్రహ్మకుమారీస్ వారు ప్రపంచ శాంతికి చేస్తున్నా ప్రయత్నం అభినందనీయం అన్నారు. ఇందులో భాగంగా సరైన సమయంలో జర్నలిస్టులకు బ్రహ్మకుమారీస్ వారు శాంతి స్థాపనకు జర్నలిస్టులకు సెమినార్ నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. కుల మతాలకు అతీతంగా వారు చేస్తున్న సేవలు బాగున్నాయన్నారు. జర్నలిస్టుల్లో శాంతి, సమైక్యత, విశ్వసనియత, సత్యం, నిజాయితీ పెరిగితే ప్రజల్లో జర్నలిజం వృత్తి పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. సమాజంలో కుల, మతం పేరుతో ఐక్యమత్యానికి భంగం వాటిల్లుతుందన్నారు. ప్రపంచ శాంతికి కుల, మతాలు సైతం అడ్డు అన్న అభిప్రాయ పడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఏ దేశానికైనా యుద్ధం సరికాదన్నారు. ప్రపంచం శాంతికి ప్రతి ఒక్కరు ఐక్య మత్యంతో ముందుకు సాగాలన్నారు.

**రాజకీయాలకు మీడియా పెద్ద పీఠ**

**ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్**

మీడియా రాజకీయ రంగానికి పెద్ద పీఠ వేస్తుందని, ఇది సరి కాదని, మీడియాలో మార్పులు రావాలని మరో విశిష్ట అతిథి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు, టి జే ఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ అన్నారు. జర్నలిస్టులను రాజకీయ నాయకులు పావుల్లగా వాడుకుంటున్నారని అన్నారు. దాదాపు మీడియా స్వయం ప్రతిపత్తిని కోల్పోతుందని, జర్నలుస్టులు రాసింది పత్రికాధిపతుల చేతులకు వెళ్లి వాళ్లకు నచ్చిందే రాస్తున్నారు తప్ప, ప్రజలకు ఉపయోగ పడే అనేక విషయాలు విస్మరిస్తున్నారని అన్నారు. మీడియాలో రాజకీయ జోక్యం ఉన్నంత వరకు పత్రిక రంగం మనుగడకే ప్రమాదంలో పడుతుందన్నారు. మీడియా అనేది సమాజ శ్రేయస్సుకు ఉపయోగ పడే విధంగా వుండాలన్నారు. బ్రహ్మకుమారీస్ వారు జర్నలిస్టులకు నిర్వహిస్తున్న సెమినార్లు ఎంతో ప్రయోజనకారంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం అన్నారు.

వివద రాష్ట్రాల నుండి వచ్చిన వక్తలు జర్నలిజం గురించి వివరించారు. ఈ సెమినార్లో ప్రభుత్వ పీఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ విద్యావతి, బ్రాహ్మకుమారీస్ మీడియా వింగ్ వైస్ చైర్మన్ పర్సన్ సరళ, ఎస్ ఆర్ సీ డైరెక్టర్ రాజయోగిని బీ కే. దిది, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు సుప్రీం కోర్ట్ న్యాయవాది వై. బాబ్జి, ఎన్యూ జే (ఐ)ఉపాధ్యక్షులు వి. రాజేందర్ నాథ్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ జర్నలిస్ట్ సంఘాల జర్నలిస్ట్‌లు,ఉర్దు,హిందీ,ఆంగ్లపత్రికలజర్నలిస్టులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏసీ లు పనిచేయడం లేదని సీపీఐ పార్టీ విమర్శ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి.రాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానం కు భక్తుల వల్ల కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నప్పటికి వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏసీ లు పనిచేయడం లేదని బాత్రూమ్ లలో నీటి సౌకర్యం సరిగా లేదని బెడ్లు పరిశుభ్రంగా ఉండడం లేదని వసతి గృహాల అద్దెలు మాత్రం పెంచుతున్నారని అద్దెలు పెంచిన వారు సౌకర్యాలను మరువడం విచారకరం అని బెడ్ షీట్ లు కూడా రూమ్ లలో లేవని కోడె టిక్కెట్లు శీఘ్రదర్శనం లైన్ లో ఉన్నందున భక్తులకు ఇబ్బంది జరుగుతోందని ఆలయంలోనే కోడె కౌంటర్ ఏర్పాటు చేయాలని రాబోయేది వర్షాకాలం కావున పార్కింగ్ ప్లేస్ లో ఇబ్బందులు జరుగకుండా మొరం పోసి మరమ్మతులు చేపట్టాలని క్యూ లైన్ లలో భక్తులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,ప్రతిరోజు భక్తులందరికి కాశీ-తిరుపతిలో మాదిరిగా అన్నప్రసాదం పెట్టాలని శివపురం శంకరపురం వసతిగృహాలను త్వరగతిన బాగుచేయాలని లేదా పునర్నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్ దేవాదాయశాఖ మంత్రివర్యులు పరిశీలన చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ సీపీఐ నాయకులు గాజుల.పోశెట్టి విక్రమ్ పాశం.రాజు కోరేపు క్రాంతి పందుల భీమన్న తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

# రామోజీరావు మాకు స్ఫూర్తిదాయకం

**క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీకు నిలువెత్తు రూపం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**రామోజీకి ఘన నివాళి అర్పించిన సంజయ్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఈనాడు గ్రూపు సంస్థల అధినేత పద్మవిభూషణ్ రామోజీ రావులోని క్రమశిక్షణ, పట్టుదల నిజాయితీ ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. చంద్రయాన్ సందర్భంగా వారితో గడిపిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. రామోజీరావు వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఏమన్నారంటే... ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని మరువలేం. చంద్రయాన్ ను విజయవంతంగా ప్రయోగించిన రోజు రామోజీ ఫిల్మ్ సిటీలోని రామోజీరావును దాదాపు 3 గంటలపాటు గడిపిన క్షణాలు ఇంకా నా కళ్ల ముందే మెదులుతున్నాయి. ఆయనను కలిసిన ప్రతిసారి జరిగే చర్చలు ఎంతగా ఆసక్తిగా ఉండేవి. ఆయనలోని నిజాయితీ క్రమశిక్షణ, దూరద్రుష్టి, అనుకున్నది సాధించే వరకు మొండి పట్టుదలతో వ్యవహరించే తీరు నాకెప్పటికీ స్ఫూర్తిదాయకం. రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నా. రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధనలో ఈనాడు గ్రూపు సంస్థల మరింత ముందుండాలని కోరుకుంటున్నా. రామోజీ మనమధ్య లేకపోయినా ఆయన స్మృతులు ఆశయాలు సజీవంగా ఉన్నాయి.

# వేములవాడ రాజన్న ఆలయ సూపరింటెండెంట్ మూర్తి మృతి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామి ఆలయంలో సూపరింటెం డెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మూర్తి అనారోగ్యంతో బాధ పడుతూ కొద్దిసేపటి క్రితం కన్నుమూశారు. కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మరణ వార్త ఆలయ వర్గాల్లో విషాదాన్ని నింపింది. ఆలయ ఈవో, ఉద్యోగులు, భక్తులు, స్థానిక ప్రజలు ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు. విశ్వసనీయత, సమయపాలనతో తన సేవల ద్వారా మూర్తి అందరిలో మంచి గుర్తింపు సంపాదించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ప్రార్థిస్తున్నారు.

# శ్రీ చాముండేశ్వరి కార్యవర్గ సభ్యులను సన్మానించిన ప్రభుత్వ సలహాదారు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి అమ్మ అమ్మవారి నూతన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొని చాముండేశ్వరి ఆలయ కమిటీ నూతన సభ్యులను సన్మానించారు. కమిటీ సభ్యుల లో పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి అధ్యక్షులు, నార్ల వెంకటేశం కార్యదర్శి, పోలబోయిన రమేష్, నర్రాగుల ఎల్లం, డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. దోమకొండ మండల కేంద్రంలోని మండల కార్యాలయం వద్ద ఉన్న పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును తనిఖీ చేశారు, మహిళా సంఘాలతో కాసేపు మాట్లాడారు, తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంతమంది లబ్ధిదారులకు ఎంతమంది ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించారని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులను, ఎంపీడీవోను, పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలని వాళ్లకు ఆదేశాలను జారీ చేశారు, ఇప్పటికే ఆలస్యం అయిందని, దోమకొండ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలలో జాప్యం జరుగుతుందని, లిస్టు చూసి ఇంత లేట్ ఎందుకు అని కూడా అడిగారు, తర్వాత, కొన్ని ఇందిరమ్మ ఇళ్లకు, ముగ్గు పోయడానికి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో ఇందిరమ్మ కమిటీ సభ్యులను తీసుకువెళ్లి ముగ్గు పోశారు. ఎలక్షన్ కోడ్ వరకు అన్ని ఇందిరమ్మ ఇల్లు పూర్తిగా కంప్లీట్ చేయాలని అధికారులను, కమిటీ సభ్యులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిరుపేదలైన సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేట్టుగా చూడాలని అధికారులను కమిటీ సభ్యులను ఆయన హెచ్చరించారు. ఎంతమంది లబ్ధిదారులు ఉన్నా, లేని వారిని గుర్తించి త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు.

# కన్నుల పండగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో కన్నుల పండగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపి సురేష్ షట్కర్ పాల్గొని ఈ అపూర్వ కలయికలో గత 35 సంవత్సరాలుగా విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కలుసుకొని ఫరీద్ పెట్ గ్రామ%శీ% లో ఉన్న ప్రైమరీ హై స్కూల్ పాఠశాలల తరగతుల గదులు నాడు నేడు పాఠశాల ఏ విధంగా ఉండేదో దానికి రూపురేఖలు ఆహ్లాదకరమైన ఆటవస్తులు ప్రహరీ గోడ నూతన అంగులతో రంగులు సోలార్ లైట్లు కంప్యూటర్ ల్యాబ్ మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ గ్రౌండ్ ఫ్లోర్ కావలసిన మరమతులు చేసి మరియు గ్రామంలో చదువుకున్న ఉద్యోగులు వృత్తి నిపుణులు పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలతో చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకున్నారు. మరియు అప్పుడు బోధించిన గురువులను ఉపాధ్యాయులు సన్మానం చేసి పాదాభివం దనం చేశారు. మరియు చదువుకున్న విద్యార్థులకు మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు రూపన బహుమతులు అందించారు. మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్, కామారెడ్డి తొలి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ప్రముఖ విద్యావేత్త వ్యాపార పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొని బడికి కావలసిన అన్ని అవసరతలు ఆర్థిక వనరులు ప్రభుత్వపరంగా గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా వ్యక్తిగతంగానే అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు మరియు పూర్వ ఉపాధ్యాయులకు ఘనంగా శాలువలతో సన్మానం చేసి మెమొంటోలు, పుష్ప గుచ్చం అందజేశారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రతి ఒక్కరు పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చేప మందు పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

కామారెడ్డి పట్టణంలో మృగశిర కార్తి సందర్భంగా చేపమందు పంపిణీ చేయబడుతుందన్నారు. ఈ మందు సేవించడం వలన దగ్గు, దమ్ము,ఆయాసం, అస్తమా, జలుబు, ఊపిరితిత్తుల బలహీనత, శరీర బలహీనత,నిమోనియా,డొపోరేషన్, రోగాల నుండి సమస్త దీర్ఘకాల వ్యాధుల నుండి విముక్తి కలుగుతుందని అన్నారు. గతంలో మొట్టమొదటిసారిగా కామారెడ్డిలో 32 సంవత్సరాల కిందట డాక్టర్ పి.రాజేశ్వరరావు ఆయుర్వేద నిపుణులు ఈ మందు పంపిణీ చేయడం జరిగిందని ఆయన మరణించిన అనంతరం వారసత్వంగా ప్రతి మృగశిర కార్తి రోజు ఈ చేపముందు వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత ,డాక్టర్ చాముండేశ్వరి,మహేష్,రాచురి వేణు, గోపి,ఆధ్వర్యంలో చేపమందు వేయడం జరుగుతుందన్నారు.

# తెలంగాణ విద్యా సమితి , టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో విజయవంతంగా ఎడ్యుకేషన్ ఫెయిర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

తెలంగాణ విద్యా సమితి , టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో అస్త్ర కన్వెన్షన్ సెంటర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన స్పాట్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కి కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ ప్రసన్న హరిక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఎడ్యుకేషన్ ఫెయిర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వివిధ రాష్ట్రాలు మరియు మన రాష్ట్రం నుంచి విచ్చేసిన యూనివర్సిటీ / కాలేజీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వివిధ కోర్సులలో అడ్మిషన్ తీసుకుంటున్న విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అమూల్యమైన సలహాలు, సూచనలు చెప్పటం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్లో మొదటిసారి స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ విద్యా సమితి నిర్వాహకులను అభినందించడం జరిగింది, ఈ అవకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు.స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ 2025-26 లో 30 పైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దేశంలోని ప్రముఖ కాలేజీలు, యూనివర్సిటీలు పాల్గొనడం జరిగింది.



ఈ కార్యక్రమంలో తెలంగాణా విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెండెం తారక్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ఆరెల్లి మరియు వారి టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఆపదలో పేదలను ఆదుకుంటున్న కాంగ్రెస్ నాయకులు రాపోలు

**వైద్య ఖర్చులకు లక్ష రూ. ఆర్థిక సహాయం**

**మానవత్వం చాటిన రాపోలు యాదగిరికి పలువురి ప్రశంసలు**



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 08:

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన బాలుడు బల్లెం ప్రణయ్ గత కొన్ని నెలలుగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషాదకర పరిస్థితి తెలిసి కాంగ్రెస్ నాయకులు రాపోలు యాదగిరి మానవత్వాన్ని చాటుతూ బాధిత కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. బాలుడి తల్లిదండ్రులు యాదగిరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ బాలుడి ప్రాణాలను రక్షించేందుకు చేసిన సహాయం మరచిపోలేమని భావోద్వేగంగా అన్నారు. ఆపదలో పేదలను ఆదుకుంటున్న రాపోలు యాదగిరి ని స్థానికులు, గ్రామస్తులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఊరుపక్క మహేందర్, బొమ్మగోని మహేష్, జిట్ట గణేష్ పాల్గొన్నారు.

## సూర్యాపేట మార్కెట్‌ను అభివృద్ధి చేస్తాం

**మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మార్కెట్ కు రైతు వస్తే మురవాలి**

**ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం పెంపుపై దృష్టిసారించాలి**

**మార్కెట్ యార్డులో రైతులకు సరైన సౌకర్యాలు కల్పించాలి**





నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్.ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సూర్యాపేట మార్కెట్ అభివృద్ధిపై ఆదివారం హైద్రాబాద్‌లో మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో వ్యవసాయ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో, కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ ను అభివృద్ధి చేస్తామని రైతుకు సరైన సౌకర్యాలు కల్పించి, మార్కెట్ కు వచ్చే రైతులకు భరోసా కల్పించాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మార్కెటింగ్ డిఎంవో, మార్కెటింగ్ ఎస్.ఈ., మార్కెట్ కార్యదర్శి, మార్కెట్ డైరెక్టర్లు ధరావత్ వీరన్న నాయక్, దాసరి తిరుమలరావు, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, మెడిమేలపు దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవులు, చెన్నోజు నర్సింహ చారి, అబ్దుల్ కరీం, మాడ్గుల నవీన్ కుమార్, ఉప్పల సత్యనారాయణ, గోగుల పద్మ సత్తిరెడ్డి, మార్కెట్ కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆర్ఎంపి,పిఎంపీలని ప్రభుత్వం గుర్తించి శిక్షణ ఇవ్వాలి

**420 జీవోను అమలు చేయాలి : మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ద్రోణాచారి**



నీలగిరి వార్త/ జూన్ 8/ నల్గొండ జిల్లా ప్రతినిధి:శంకర్

మిర్యాలగూడలో ఆర్ఎంపి పీఎంపీ సంఘ కార్యాలయంలో నెలసరి మీటింగు లో మండల అధ్యక్షుడు ద్రోణాచారి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్ఎంపీలను గుర్తించి శిక్షణ ఇవ్వాలి,గ్రామాలలో రాత్రి అనకా పగలనక వైద్యం చేస్తున్నాం కాబట్టి గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డీఎస్ఎన్ చారి, సిహెచ్ బ్రహ్మచారి, వెంకటేశ్వర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు హుస్సేన్, కార్యదర్శి ఉబ్బన్ రవి,కూతుబుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి మచ్చ లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నం రమేష్, ,బాబు, వేణు, రాములు, జెమికేర్ పారాసోటికల్ మేనేజింగ్ డైరెక్టర్ మమతా రెడ్డి, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రముఖులతో దివంగత ఎమ్మెల్యే మాగంటి అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపి రవిచంద్ర

**పాడే మోసి నివాళులర్పించిన కేటీఆర్, హరీష్ రావు, రవిచంద్ర.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమయాత్రలో పాల్గొని అంత్యక్రియలకు హాజరయ్యారు.మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని గోపీనాథ్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర మాదాపూర్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్,ఫిల్మ్ నగర్ మీదుగా మహా ప్రస్థానం చేరుకుంది.ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తదితరులతో కలిసి గోపీనాథ్ పార్థివదేహాన్ని ఉంచిన పాడేను కొంత దూరం మోసి ఘనంగా నివాళులర్పించారు.స్వర్గీయ గోపీనాథ్ అంతిమయాత్రలో ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మల్లారెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, మాణిక్ రావులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి కాలనీలో ఘనంగా శ్రీ ఫీజియోథెరపీ క్లినిక్ ప్రారంభం



హయత్ నగర్, నీలగిరి వార్త (జూన్ 8):

మన్సూరాబాద్ డివిజన్ పరిధి హయత్ నగర్ ప్రాంతంలోని బొమ్మలగుడి సమీపంలోని ఎల్లారెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాట్ చేసిన శ్రీ ఫిజియోథెరపీ క్లినిక్ ను అదివారం ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వేర్వేరుగా హజరై ఘనంగా ప్రారంబించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్‌లు మాట్లాడుతూ శరీరంలో నరాలకు సంబంధించిన సమస్యకు మరియు కొన్ని ఆరోగ్య సమస్యలకు ఫిజియోథెరపీ చాలా బాగా ఉపయోగపడుతుందని అన్నారు. బొమ్మలు గుడి ప్రాంతంలోని కాలనీల వాసులకు అతివెరువలో ఉండే విధంగా శ్రీ ఫీజియోథెరపీ క్లినిక్ ఏర్పాటు చేయడం చాలా అబినందనీయమన్నారు. క్లినిక్ వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించి వారి మన్నలను పొంది దినదినాభివృద్ధి మరిన్ని ఏర్పాటు చేయాలని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో క్లినిక్ యజమానులు డాక్టర్ పి.లక్ష్మి నరేష్ ,డాక్టర్ శ్యామల మరియు బీజేపీ నాయ కులు సాయిలు గౌడ్,మోహన్ రెడ్డి,




రంగారెడ్డి, వెంకటరమణ గౌడ్,నక్క రాజేష్, కిరణ్ కుమార్,సాయిరామ్ గౌడ్, బిజెపి హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, సీనియర్ నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, డివిజన్ బిజెవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుఎస్ టిఎస్ భవన తొలి అంతస్తు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

**ఉపాధ్యాయ సంఘాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని వెల్లడి**

**ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేసిన సంఘాలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని**




హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన హనుమకొండ మరియు వరంగల్ జిల్లా పిఆర్‌టియుఎస్ టిఎస్ భవన మొదటి అంతస్తుని శనివారం వరంగల్ పశ్చిమ నియో జకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ,ఎమ్మెల్సీ శ్రీ శ్రీపాల్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నన్ను ఎన్నికల్లో నిబద్ధతతో అండగా నిలిచారని ఈ వేదిక ద్వారా వారికి మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ వర్గం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని అన్నారు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ నా సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ భవనం ఉపాధ్యాయ సంఘ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేం దుకు ఉపయోగపడుతుందని భవిష్యత్తులో పిఆర్‌టియు ఎస్ టిఎస్ కు సంబంధించిన ఏవైనా అవసరాలుంటే నాకు దృష్టికి తీసుకువస్తే పూర్తి స్థాయిలో సహకరిస్తాను అని స్పష్టంగా తెలిపారు. ఇది బోధకుల సమిష్టి శక్తి, ఉపాధ్యాయుల ఐక్యతకి ప్రతీక. ఇది ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన చిరస్మరణీయ ఘట్టం అని కొనియాడారు.ఒక సమాజ అభివృద్ధికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే. మన దేశ భవిష్యత్తు కట్టడంలో ఉపాధ్యాయులు ఒక నిర్ధిష్టమైన పునాది వేశారన్నారు. సమాజానికి నిజమైన విలువలతో కూడిన పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనదనిఅన్నారు.పిఆర్‌టియుఎస్ టిఎస్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమ స్యలు పరిష్కరించడంలో, విధ్యారంగ అభివృద్ధికి పాటు పడడంలో ముందుంటూ, ప్రభుత్వానికి మేలైన సలహా దారులుగా పనిచేస్తూ వస్తోందని గుర్తు చేశారు,ఈ సం దర్భంగా సంస్థకు ఎమ్మెల్యే నాయిని హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అధికారులు, %ూాఞఖ ూా% సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

చిన్ననాటి స్నేహితులు... 19 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్ననాటి తరగతి గది జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు అలైబలై చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వరంగల్ నగరంలోని రంగశాయిపేట శారదా విద్యా నిలయం హై స్కూల్ 2006-2007 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కొమ్మినేని భూపాల్ రావు, వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలుచుకున్నారు. ఈ సందర్భంగా భూపాల్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందనీ, మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియజేస్తూ మీ అందరికీ మా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులంతా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ప్రిన్సి పాల్ యాదలక్ష్మి ఉ



పాధ్యాయులు వంచనగిరి వెంకటేశ్వర్లు, గంగు కిషన్ ప్రసాద్, కుమ్మరి బాబురావు, కోల రాము, పం చకం నర్సయ్య, గంగు సంధ్యారాణి, గుండు ఉమాదేవి, పుష్పలత, పూర్వ విద్యార్థులు పాకాల శ్రీనివాస్, కత్తెరపెల్లి విక్రమ్, వడ్ల కొండ విజయ్, రాయపురపు మురళీకృష్ణ, గొంతి వంశీకృష్ణ, గౌతం, పంతంగి మౌనిక, వనం మౌనిక, సిహెచ్ రాధిక, హీనా కౌసర్, 25 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడికి వరినీ ముందుగా సాగు చేయాలి

**సంధ్యారాణి అదనపు జిల్లా కలెక్టర్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొని వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్ళు మరియు చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు.మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీధర్ ప్రభుత్వ పథకాలు, ఎండాబీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూమిల్లలో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి సమర్థవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు.కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు,



కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు.

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అనురాధ ఖరీఫ్ సీజన్‌లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానాల అమలుకు మార్గం వేసింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకన్న, డా. వీరన్న, అసిటెంట్ డైరెక్ట్ ఆఫ్ అగ్రికల్చర్ నర్సంపేట డా. దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం



నీలగిరి వార్త/ జూన్ 8/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

ఈదులగూడెం శివాజీ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శివాజీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు కూడా దేశం కోసం ధర్మం కోసం పాటుపడాలని నిరంతరం యువత దేశ రక్షణ కోసం పాటుపడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మామిడి సత్యనారాయణ, బంటు గిరి..కొంగరి వెంకటరమణ చిల్లంచర్ల అభి ఆనంద్ పగడాల క్రాంతి కుమార్ వంశీ శ్రీకాంత్ చరణ్ తేజ అనిల్ నాగరాజు కిరణ్ భరత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్‌లోని శుభం గార్డెన్స్ లో 19 వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత- భాస్కర్ గార్ల కుమారుడు శ్రీకాంత్-శ్రీ నవ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు బహుకరించి నిండు మనసుతో ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ రామ క్షేత్రంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం

**పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



పరకాల నీలగిరి వార్త.

ఆదివారం గీసుగొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామంలో శ్రీ శివ రామ క్షేత్రం లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, భద్రకాళి సమేత వీరభద్రస్వామి, చెన్నకేశవ స్వామి, సుబ్రహ్మణ్య, నవగ్రహ దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. శివరామ క్షేత్ర దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పేదల ఆపన్న హస్తం కామ్రేడ్ బీఆర్ భగవాన్ దాస్



హనుమకొండ నీలగిరి వార్త.

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ భగవాన్ దాస్ 95వ జయంతి సందర్భంగా ఆదివారం రోజున హన్మకొండ అశోక జంక్షన్‌లోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ... పేదల పెన్నిధి కామ్రేడ్ బీఆర్ భగవాన్ దాస్ గారని అన్నారు. కార్మికుల పక్షపాతి భగవాన్ దాస్ గారని కొనియాడారు. బడుగు,బలహీన వర్గాలకు, పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు. బీఆర్ భగవాన్ దాస్ గారితో.. వారి ఆధ్వర్యంలో కలిసి పనిచేయడం గొప్ప అనుభవంగా భావిస్తున్నామని అన్నారు. వామపక్ష భావజాలాన్ని ఆయన ఏనాడు వీడలేదని, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని తెలిపారు. అసంఘటిత రంగంలోని ఆటో కార్మికులు, హెూటల్ కార్మికుల జీవితాలను బాగు చేయడం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కొత్తూరు ప్రాంతంలో బుద్ధ భవన్ ను స్థాపించి విద్యాభివృద్ధికి విశేషమైన కృషి చేశారని, హనుమకొండ ప్రజల గుండెల్లో ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, డివిజన్ అధ్యక్షులు చందర్, శ్రీనివాస్, నాయకులు నయీముద్దీన్, జానకి రాములు, శ్రీధర్, ఇస్మాయిల్, వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

### వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా, మీరు గాని లేక మీకు తెలిసిన వారు డ్రంకెన్ డ్రైవ్ లో గాని, డ్రైవింగ్ లైసెన్స్ కేసు గాని, మరియు మైనర్ డ్రైవింగ్ కేస్ లలో మీ యొక్క వాహనం సీజ్ చేయబడితే 09-06-2025 సోమవారం నుండి 14-06-2025 శనివారం రోజు వరకు వరంగల్ 2%అం% క్లాస్ కోర్టులో "లోక్ అదాలత్" ఉంది కావున..... మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే, మీరు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడును..1) డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు, వారి ఆధార్ కార్డ్ జిరాక్స్, వెహికల్ డాకుమెంట్స్. 2) డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్ మరియు మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకుని రావాలి. 3) మైనర్ డ్రైవింగ్ కేసుల కు సంబంధించిన కేసులు ఉన్నవారు ,బర్త్ సర్టిఫికెట్, లేక %బూాజ% మెమో మొదలైనవి తీసుకుని రావాలి. ఈ "లోక్ దాలత్" లో త్వరితగతిన కేసును క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.

# వైట్ టీ షర్ట్ మూమెంట్‌లో భాగంగా వృద్ధులకు పండ్లు పంపిణీ



దేవరకొండ నీలగిరి వార్త

వైట్ టీ షర్ట్ మూమెంట్ లో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని రాహుల్ గాంధీ నిర్ణయాన్ని బలపరుస్తూ పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంతో ప్రతిష్టంగా ప్రారంభించిన వైట్ టీ షర్ట్ మూవ్మెంట్ లో భాగంగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు ఆదివారం దేవరకొండ(పట్టణం)నియోజకవర్గంలో జూల్య ప్రొడక్షన్ క్లబ్ ఆధ్వర్యంలో వయో వృద్ద స్త్రీ వసతి గృహం మహిళలకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి - తిరుపతి అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చాముండేశ్వరి కార్యవర్గ సభ్యులను సన్మానించిన ప్రభుత్వ సలహాదారు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి అమ్మ అమ్మవారి నూతన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొని చాముండేశ్వరి ఆలయ కమిటీ నూతన సభ్యులను సన్మానించారు. కమిటీ సభ్యుల లో పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి అధ్యక్షులు, నార్ల వెంకటేశం కార్యదర్శి, పోలబోయిన రమేష్, నర్రాగుల ఎల్లం, డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. దోమకొండ మండల కేంద్రంలోని మండల కార్యాలయం వద్ద ఉన్న పైలెట్ ప్రాజెక్టు కింద నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును తనిఖీ చేశారు, మహిళా సంఘాలతో కాసేపు మాట్లాడారు, తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంతమంది లబ్ధిదారులకు ఎంతమంది ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించారని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులను, ఎంపీడీవోను, పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయాలని వాళ్లకు ఆదేశాలను జారీ చేశారు, ఇప్పటికే ఆలస్యం అయిందని, దోమకొండ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలలో జాప్యం జరుగుతుందని, లిస్టు చూసి ఇంత లేట్ ఎందుకు అని కూడా అడిగారు, తర్వాత, కొన్ని ఇందిరమ్మ ఇళ్లకు, ముగ్గు పోయడానికి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో ఇందిరమ్మ కమిటీ సభ్యులను తీసుకువెళ్లి ముగ్గు పోశారు. ఎలక్షన్ కోడ్ వరకు అన్ని ఇందిరమ్మ ఇల్లు పూర్తిగా కంప్లీట్ చేయాలని అధికారులను, కమిటీ సభ్యులను ఆదేశించారు. ప్రతి ఒక్క నిరుపేదలైన సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేట్టుగా చూడాలని అధికారులను కమిటీ సభ్యులను ఆయన హెచ్చరించారు. ఎంతమంది లబ్ధిదారులు ఉన్నా, లేని వారిని గుర్తించి త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు.

# రామోజీరావు మాకు స్ఫూర్తిదాయకం

### క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీకు నిలువెత్తు రూపం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు


### రామోజీకి ఘన నివాళి అర్పించిన సంజయ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ఈనాడు గ్రూపు సంస్థల అధినేత పద్మవిభూషణ్ రామోజీ రావులోని క్రమశిక్షణ, పట్టుదల నిజాయితీ ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. చంద్రయాన్ సందర్భంగా వారితో గడిపిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. రామోజీరావు వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలో రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామోజీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఏమన్నారంటే... ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావుతో ఉన్న అనుబంధాన్ని మరువలేం. చంద్రయాన్ ను విజయవంతంగా ప్రయోగించిన రోజు రామోజీ ఫిల్మ్ సిటీలోని రామోజీరావును దాదాపు 3 గంటలపాటు గడిపిన క్షణాలు ఇంకా నా కళ్ల ముందే మెదులుతున్నాయి. ఆయనను కలిసిన ప్రతిసారి జరిగే చర్చలు ఎంతగా ఆసక్తిగా ఉండేవి. ఆయనలోని నిజాయితీ క్రమశిక్షణ, దూరద్రుష్టి, అనుకున్నది సాధించే వరకు మొండి పట్టుదలతో వ్యవహరించే తీరు నాకెప్పటికీ స్ఫూర్తిదాయకం. రామోజీరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నా. రామోజీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధనలో ఈనాడు గ్రూపు సంస్థల మరింత ముందుండాలని కోరుకుంటున్నా. రామోజీ మనమధ్య లేకపోయినా ఆయన స్మృతులు ఆశయాలు సజీవంగా ఉన్నాయి.

# కన్నుల పండగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో కన్నుల పండగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్ పాల్గొని ఈ అపూర్వ కలయికలో గత 35 సంవత్సరాలుగా విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కలుసుకొని ఫరీద్ పెట్ గ్రామ%శీ% లో ఉన్న ప్రైమరీ హై స్కూల్ పాఠశాలల తరగతుల గదులు నాడు నేడు పాఠశాల ఏ విధంగా ఉండేదో దానికి రూపురేఖలు ఆహ్లాదకరమైన ఆటవస్తులు ప్రహరీ గోడ నూతన అంగులతో రంగులు సోలార్ లైట్లు కంప్యూటర్ ల్యాబ్ మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ గ్రౌండ్ ఫ్లోర్ కావలసిన మరమతులు చేసి మరియు గ్రామంలో చదువుకున్న ఉద్యోగులు వృత్తి నిపుణులు పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలతో చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకున్నారు. మరియు అప్పుడు బోధించిన గురువులను ఉపాధ్యాయులు సన్మానం చేసి పాదాభివం దనం చేశారు. మరియు చదువుకున్న విద్యార్థులకు మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు రూపన బహుమతులు అందించారు. మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్, కామారెడ్డి తొలి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ప్రముఖ విద్యావేత్త వ్యాపార పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొని బడికి కావలసిన అన్ని అవసరతలు ఆర్థిక వనరులు ప్రభుత్వపరంగా గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా వ్యక్తిగతంగానే అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు మరియు పూర్వ ఉపాధ్యాయులకు ఘనంగా శాలువలతో సన్మానం చేసి మెమొంటోలు, పుష్ప గుచ్చం అందజేశారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రతి ఒక్కరు పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణ విద్యా సమితి , టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో విజయవంతంగా ఎడ్యుకేషన్ ఫెయిర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



తెలంగాణ విద్యా సమితి , టెక్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో అస్త్ర కన్వెన్షన్ సెంటర్, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన స్పాట్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కి కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఎడ్యుకేషన్ ఫెయిర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వివిధ రాష్ట్రాలు మరియు మన రాష్ట్రం నుంచి విచ్చేసిన యూనివర్సిటీ / కాలేజీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వివిధ కోర్సులలో అడ్మిషన్ తీసుకుంటున్న విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అమూల్యమైన సలహాలు, సూచనలు చెప్పటం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్లో మొదటిసారి స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ విద్యా సమితి నిర్వాహకులను అభినందించడం జరిగింది, ఈ అవకాశాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు.స్పాట్ అడ్మిషన్ ఫెయిర్ 2025-26 లో 30 పైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే దేశంలోని ప్రముఖ కాలేజీలు, యూనివర్సిటీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా విద్యా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెండెం తారక్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ఆరెల్లి మరియు వారి టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి

### ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి - ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్.

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మహిళా సమైక్య క్యాంటిన్‌ను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహ్మద్అలీ షబ్బీర్ క్యాంటీన్ నడుపుతున్న మహిళా సంఘ సభ్యులు క్యాంటీన్ సముదాయం కిరాయి ఎక్కువ ఉందని షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువస్తే వెంటనే కలెక్టర్ తో మాట్లాడి కిరాయి తగ్గించి 500 మాత్రమే చెల్లించే విధంగా చూడమన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణకు మహిళలే పునాది.అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం.మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం.పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ,యూనిఫాంకుట్టుప నితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం.తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం.మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం.ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం.మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం.భవిష్యత్తు కూడా కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజల పార్టీ మాట ఇస్తే తప్పని పార్టీ అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం

### పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

ఆదివారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామం దామెర మండలంలోని దమ్మనపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి, ఇంటినిర్మాణ పనులను ప్రారంభించారు. ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.లబ్ధిదారులకు విడుదల వారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.

# స్వర్గీయ మదన్ లాల్‌కి శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



కరేపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

దివంగత మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మదన్ లాల్ కి కారేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మదన్ లాల్ తో తనకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ప్రజల శ్రేయసే పరమావధిగా భావించి ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మదన్ లాల్ పవిత్ర ఆత్మ శాంతించి వారి దీవెనలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకర్ గణితి ముచ్చరావు కృష్ణ హాథిరాం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని సామాజిక న్యాయం జరిగిందని అన్ని సామాజిక వర్గాలకు చెందిన మంత్రి మండలి కుర్పు జరిగిందని. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.అంతేకాకుండా మంత్రిమండలిలో కొత్త మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తన మిత్రుడు నారాయణ్పేట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# మృగశిర కార్తె శుభాకాంక్షలు తెలియజేసిన నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



మృగశిర కార్తె సందర్భంగా నాగిరెడ్డి పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని కోరుకుంటున్నాను అని. డైనమిక్ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ మండల్ అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని తెలియ జేయడం జరిగింది.